## హస్తినలో రెపరెపలాడిన

# కాషాయ జెండా

◆ గల్లీ నుంచి ఢిల్లీ దాకా బిజెపి సొంతం



**అనంతపురం జనవరి 08 నవభూమి** దేశ రాజధాని అయిన ఢిల్లీలో భారతీయ జనతా పార్టీ చారిత్రాత్మకమైన ఎన్నికల విజయాన్ని అందుకున్నందుకు భారతీయ జనతా పార్టీ నాయకులు స్థానిక టవర్ క్లాక్ దగ్గర విజయోత్సవ సంబరాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ మాజీ జిల్లా అధ్యక్షులు సంధి రెడ్డి శ్రీనివాసులు సీనియర్ నాయకులు చిరంజీవి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ నరేంద్ర మోడీ నాయకత్వం మీద నమ్మకంతో అభివృద్ధిని ఆశిస్తూ స్కాముల నుండి విముక్తి కోరుతూ ఢిల్లీ ప్రజలు భారతీయ జనతా పార్టీకి ఓటు వేసి అద్భుతమైన విజయాన్ని అందించడం శుభ పరిమాణం అని, తమ తలరాతలు మార్చేలా స్పష్టమైన తీర్పునిచ్చిన ఢిల్లీ ఓటర్లకు ప్రత్యేకమైన అభినందనలు, అవినీతిని అంతం చేస్తామని గత పది సంవత్సరాలుగా ప్రజలు నమ్మించి అధికారాన్ని చేపట్టిన కేజ్రీవాల్ అధికారం వచ్చాక దేశంలోనే అవినీతిపరుల్లో ఒకరిగా నిలిచిపోయాడు, ఢిల్లీ ప్రజలను మోసం చేస్తూ గత పది సంవత్సరాలుగా పరిపాలించిన తీరును నిరసిస్తూ ప్రజలు భారతీయ జనతా పార్టీకి పట్టం కట్టి కేజ్రి వాల్ కు సరైనటువంటి బుద్ధి చెప్పారని, కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్లో వారు మాట్లాడుతూ అనేక అసత్యపు మాటలు మాట్లాడి ప్రజలను తప్పుదోవ పట్టించాలని ప్రయత్నం చేశారని ఈరోజు ఢిల్లీ ప్రజలు దేశాన్ని నుంచి కాంగ్రెస్ పార్టీని వారి కూటమిని తప్పించడానికి సరైన నిర్ణయం తీసుకున్నారని, నిరంతరం ప్రజలకు సేవ చేస్తూ అభివృద్ధి ధ్యేయంగా నడుస్తున్న మోడీ పైన నమ్మకంతో దేశవ్యాప్తంగా బిజెపి ఆదరిస్తున్న ప్రజలకు పాదాభివందనాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేషనల్ కౌన్సిల్ మెంబర్ రత్నమయ్య ,కడప జిల్లా ఇన్చార్జ్ వెంకటేశ్వర్ రెడ్డి , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కిరణ్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి, మహిళా మోర్చా నాయకురాలు గీతామాధురి, వీరాంజనేయులు, నాగేంద్ర, మండల అధ్యక్షులు చిత్రాల రాజేష్, లక్ష్మణ్, చంద్ర మోహన్,చిరంజీవి, పవన్ దర్శన్, అంజిబాబు,సాకే శివశంకర్, వెంకటేష్, వివేక్, గంగా రాజేష్, మనోహర్, మల్లీశ్వరి,అనంతకుమారి, నాగరాజు, చక్రధర్,రవి తదతరులు పాల్గొన్నారు.

## కష్టపడి చదవాలి..

# ఉన్నత స్థాయికి ఎదగాలి



నవభూమి
జిల్లా అనుబంధం
09 ఫిబ్రవరి,2025 ఆదివారం | పేజీలు:8
www.epaper.navabhoomi.in

## ప్రజల సమస్యల పరిష్కారం కోసమే

# టీడీపీ ప్రజా గ్రీవెన్స్

◆ అర్జీలు స్వీకరించిన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి

◆ ఇళ్ల స్థలాలు, పట్టాలు, పింఛన్లు ,విద్యుత్ ,భూ సమస్యలు, తాగునీరు ,రోడ్లు డ్రైనేజీ సమస్యలపై వెల్లువెత్తిన అర్జీలు



**అనంతపురం జనవరి 08 నవభూమి** ప్రజల సమస్యల పరిష్కారం కోసమే ప్రజా గ్రీవెన్స్ ఏర్పాటు చేసినట్లు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి టీడీపీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన ప్రజా గ్రీవెన్స్ కార్యక్రమంలో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడారు. తెలుగదేశం పార్టీ ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో ప్రజా ఫిర్యాదుల దినోత్సవాన్ని చేపట్టినట్లు తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రతి నెల 15 రోజులకు ఒకసారి ఇలాంటి గ్రీవెన్స్లు నిర్వహిస్తామని తెలిపారు. గ్రామాల్లో త్రాగునీటి సమస్య పరిష్కారానికి తక్షణం చర్యలు తీసుకుంటామని తెలిపారు. అంతేకాకుండా గ్రామాల్లో ఎక్కువ విద్యుత్ సరఫరాలో ప్రజలు ఇబ్బంది పడుతున్నట్లు వచ్చిందని అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకొని ప్రజలకు ఆటంకం లేని నాణ్యమైన విద్యుత్ సరఫరాను అందించాలని రైతులకు సకాలంలో వ్యవసాయానికి కావలసిన ట్రాన్స్ఫార్మర్లను అందించాలని కోరారు. కొత్తగా పెన్షన్లు ఇవ్వలేదని త్వరగా మంజూరు అయ్యేలా చూడాలని కొంతమంది వృద్ధులు వితంతు మహిళలు మాజీ మంత్రికి తప్పకుండా అర్హులందరికీ న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామాల్లో ఎక్కువగా భూ సమస్యలు వివాదాలు ఎక్కువ ఉన్నాయని వీటి పరిష్కారం కోసం రెవెన్యూ యంత్రాంగం తో పాటు పోలీస్ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకునే విధంగా ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్ళి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు .ప్రజా గ్రీవెన్స్ కు ఎక్కువుగా భూ సమస్యలే అధికంగా వచ్చాయి. అంతేకాకుండా త్రాగునీరు, విద్యుత్,రోడ్లు డ్రైనేజీ,ఇంటి స్థలాలు, పట్టాలు,నూతన గృహాలు, పింఛన్లు మంజూరు చేయాలని నియోజవర్గ ప్రజలు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కి విన్నవించారు. గ్రీవెన్స్ కార్యక్రమానికి నియోజకవర్గం నుంచి భారీ ఎత్తున ప్రజలు తమ సమస్యలు పరిష్కారం కోసం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి తరలివచ్చారు. ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి వ్యక్తిగత కారణాల కారణంగా హాజరు కాకపోవడంతో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి స్వీకరించి వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు అర్జీలు అందజేశారు. కార్యక్రమంలో పుట్టపర్తి నియోజకవర్గ నాయకులు మండల కన్వీనర్లు విజయకుమార్ , మల్లి రెడ్డి, మైలె శంకర్ , సామకోటి ఆదినారాయణ ,పుట్టపర్తి పట్టణ టిడిపి యువ నాయకుడు రామారావు, మాజీ జెడ్పిటిసి శ్రీరామ్ నాయక్ ,చెన్నకేశవులు ,కేశవ్ నాయుడు, శ్రీరామ్ రెడ్డి ఆదినారాయణ రెడ్డి బొమ్మయ్య పుల్లప్ప,నాగరాజు ,సలాం ఖాన్,తదితరులు పాల్గొన్నారు.



## సంతాన లక్ష్మిగా(పూల అలంకరణలో)అవతారంలో అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి

# ద్రాక్ష పండ్ల అలంకరణలో భీమ నాగలింగేశ్వర స్వామి

### చూసేందుకు బారు తీరిన భక్తులు

### తోట అశోక్ కుమార్ యువసేన ఆధ్వర్యంలో పూజలు





**దెందులూరు ఫిబ్రవరి 8 నవభూమి** దెందులూరు మండలం గాలాయగూడెం గ్రామంలోని శ్రీ భీమ నాగ లింగేశ్వర ఆలయం లో శ్రీ నాగ భీమ లింగేశ్వర స్వామి కి దాక్ష పండ్లతో ప్రధాన అర్చకులు స్వామి వారి అలంకరణ చేశారు. ఈ సందర్భంగా శ్రీ భీమ నాగలింగేశ్వర స్వామి ఆలయంలో శనివారం భక్తులు అధిక సంఖ్యలో వివిధ గ్రామాల నుంచి ప్రజలు శివలింగాన్ని దర్శనం చేసుకొని పూజలు నిర్వహించారు. గాలాయగూడెం గ్రామానికి చెందిన తోట అశోక్ కుమార్ యువసేన ఆధ్వర్యంలో భీమ నాగ లింగేశ్వర స్వామి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో తోట అశోక్ యువసేన సభ్యులు ఉన్నారు

# స్వర్గీయ డాక్టర్ జాకీర్ హుస్సేన్ ఆశయాలకు సాధన కోసం ప్రతిఒక్కరు కృషి చేయాలి

### ముస్లిం ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు జియా ఉల్ హక్

### స్వర్గీయ డాక్టర్ జాకీర్ హుస్సేన్ విగ్రహానికి ఘన నివాళులు

**నెల్లూరు,ఫిబ్రవరి 8,(నవభూమి)::** భారతదేశ మాజీ రాష్ట్రపతి, విద్యావేత్త,దేశ భక్తుడు,దేశం కోసం తన సంపాదనను ధారం పోసిన స్వర్గీయ డాక్టర్ జాకీర్ హుస్సేన్ జీవితం అందరికీ ఆదర్శం అని,ఆయన ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ముస్లిం ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ జియా ఉల్ హక్ పిలుపునిచ్చారు. స్వాతంత్ర సమరయోధులు, భారతరత్న డాక్టర్ జాకీర్ హుస్సేన్ 138వ జయంతి సందర్భంగా నెల్లూరు నగరంలోని వెంకటేశ్వరపురం సెంటర్ దగ్గర ఉన్న స్వర్గీయ డాక్టర్ జాకీర్ హుస్సేన్ విగ్రహానికి ముస్లిం ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ జియాఉల్ హక్ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జేఏసీ జనరల్ సెక్రటరీ షేక్ ఆసిఫ్ పాషా,హాజీ షేక్ సందాని,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హాజీ షేక్ మొహమ్మద్ హనీఫ్, సీనియర్ నాయకులు షేక్ అల్లా బక్ష్, షేక్ సుబహాని,షేక్ షఫీ ఉల్లా,షేక్ అష్రఫ్,ఇతర పార్టీల ముఖ్యనాయకులు,పాల్గొన్నారు



### సంతాన లక్ష్మిగా(పూల అలంకరణలో)అవతారంలో

# అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి

◆ శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి గ్రామోత్సవం

**దెందులూరు. ఫిబ్రవరి 8 నవభూమి** గాలాయగూడెం గ్రామంలోని శ్రీశ్రీశ్రీ అచ్చుమ్మ పేరంటాలు తల్లి అమ్మవారి 68వ వార్షికోత్సవాల 5 వ రోజు సందర్భంగా, అమ్మవారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. గాలాయగూడెం శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ని సంతాన లక్ష్మిగా (రకరకాల పూలతో) అమ్మవారిగా అలంకరించారు ఈ అమ్మవారిని భక్తులు పెద్ద ఎత్తున దర్శించుకున్నారు. శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ప్రధాన





అర్చకులు తిప్పభట్ల సత్యనారాయణ అలియాస్ సతీష్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూలతో సంతాన లక్ష్మిగా అవతారంలో అమ్మవారు దర్శనమిచ్చిన అమ్మవారు . భక్తులు పెద్ద ఎత్తున అమ్మవారిని దర్శించుకున్నారు. గాలాయగూడెంలోని పూజారి వారి పుట్టింటి నుండి అమ్మవారి విగ్రహ ప్రతిమతో సంప్రదాయబద్ధంగా బ్యాండు మంగళ సన్నాయిలతో వేద పండితులు నడుమ శ్రీ అచ్చుమ్మ పేరంటాలమ్మ తల్లి ప్రతిమతో ఊరేగింపు రథాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామంలో పేరంటాలమ్మ తల్లి ప్రతిమతో గ్రామోత్సవం నిర్వహించారు.

### కష్టపడి చదవాలి..

# ఉన్నత స్థాయికి ఎదగాలి

◆ విద్యార్థులందరూ తల్లిదండ్రులు ఆశయాలను నెరవేర్చాలి

◆ సిఏటి,ఐసిఎంఏఐ కౌన్సిలింగ్ మెంబర్,చైర్మన్ రాజేంద్ర సింగ్ బట్టి

◆ నెల్లూరు నగరంలో జాతీయ సిఏటి స్టూడెంట్ కన్వెన్షన్స్ సమావేశం

◆ సమావేశంలో పాల్గొన్న సిఏటి,ఐసిఎంఏఐ కౌన్సిలింగ్ మెంబర్స్ ప్రతినిధులు







**నెల్లూరు,ఫిబ్రవరి 8,(నవభూమి)::** సమయం చాలా విలువైందని.. సమయాన్ని వృధా చేయకుండా విద్యార్థులందరూ కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఇనిస్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఇండియా (ఐసిఎంఏఐ) చైర్మెన్ రాజేంద్ర సింగ్ భట్టి పేర్కొన్నారు. ఇనిస్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఇండియా (ఐసిఎంఏఐ) కమిటీ, అకౌంటింగ్ టెక్నీషియన్ ఆధ్వర్యంలో నెల్లూరు నగరంలోని శ్రీ వెంకటేశ్వర కస్తూర్బా కళాక్షేత్రంలో నెల్లూరు చాప్టర్ తో కలిసి సిఏటి స్టూడెంట్స్ కన్వెన్షన్ -2025వ సంవత్సరం సదస్సును ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ జాయింట్ డైరెక్టర్ ఐసిఎల్ ఎస్ లక్ష్మీ ప్రసాద్,ఇనిస్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఇండియా (ఐసిఎంఏఐ) చైర్మన్ రాజేంద్ర సింగ్ భటి,సీఎంఏ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఇండియా (ఐసిఎంఏఐ),కౌన్సిలింగ్ మెంబర్స్ సురేష్ రాచప్ప గుంజాలి,చిత్తరంజన్ చోటోపాధ్యాయ,కే సి హెచ్ ఏవీఎస్ఎన్ మూర్తి,ఎస్ ఐ ఆర్ సి వైస్ చైర్మన్ వై శ్రీనివాసరావు,నెల్లూరు చాప్టర్ చైర్మన్ రాకేష్ మాధవ,ఎస్ఐఆర్ సి చైర్మన్ విశ్వనాథ్ భట్ లు పాల్గొని.. విద్యార్థిని, విద్యార్థులకు పలు సూచనలు సలహాలు అందజేశారు. ఈ సదస్సులో వ్యాసరచన పోటీలు,క్విజ్ పోటీలు, సాంస్కృత కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఇనిస్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఇండియా (ఐసిఎంఏఐ) చైర్మెన్ రాజేంద్ర సింగ్ భట్టి మాట్లాడుతూ హైలెట్ అవార్డ్ ఆఫ్ మెరిట్ సెరిమిని,క్యాట్ పరీక్షల్లో ర్యాంకు సాధించేందుకు విద్యార్థులకు,ఫైనాన్స్ రంగంలో ఉన్నత లక్ష్యాలను సాధించడానికి సిఏటి కోర్సులు ఉపయోగపడతాయన్నారు. విద్యార్థులందరూ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చే విధంగా ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సదస్సును విజయవంతం చేసిన ఇది ఒకరికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# ఢిల్లీ పీఠం బిజెపికే

## దెందులూరు భాజపా పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు



**దెందులూరు ఫిబ్రవరి 8 నవభూమి** భారతీయ జనతా పార్టీ ఖాతాలో దేశ రాజధాని అయిన ఢిల్లీ సైతం భాజపా పార్టీ ప్రభుత్వం గెలుచుకుంది. హోరాహోరీగా జరిగిన ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి ఢిల్లీ ప్రజలు బ్రహ్మరథం పట్టడం చాలా ఆనందంగా ఉందని ఏపీలోనూ భారతీయ జనతా పార్టీకి విజయం రాబోతుందని దెందులూరు మండలం భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు మండూరు బుజ్జి గోపాల్ అన్నారు. శనివారం దెందులూరు లో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో భాజపా ఢిల్లీ పీఠంను దక్కించుకున్న సందర్భంగా మండల బిజెపి అధ్యక్షులు మండూరి బుజ్జి గోపాల్ ఆధ్వర్యంలో స్వీట్లు పంపిణీ చేశారు .ఢిల్లీ ఎన్నికలలో బీజేపీ తరుపున ప్రచారం చేసిన మన రాష్ట్ర డిప్యూటీ సీఎం జనసేన అధినేత శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ కు అభినందనలు ధన్యవాదాలు తెలిపారు

# ఎమ్మెల్సీ కుటమి అభ్యర్థి రాజశేఖర్ ప్రసారంలో నాయకులు



**ఉప్పలగుప్తం (నవభూమి)**ఉప్పలగుప్తం గ్రామపంచాయతీ పరిధిలో లో కుటమి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరబత్తుల రాజశేఖర్ తమకు ఓటేసి గెలిపించాలని ఉప్పలగుప్తం గ్రామంలో ఉపాధ్యాయులు ఉద్యోగస్తులు గడప గడపకు తిరిగి ప్రచారంలో పాల్గొన్నారు కార్యక్రమంలో రవణం మధు, మధుర ప్రతాప్ సలాది శ్రీనివాస రావు నవుండ్రు శ్రీను, చీకట్ల కన్నా పాల్గొన్నారు


# ఢిల్లీలో బిజెపి విజయం అమలాపురంలో సంబరాలు

**అమలాపురం .ఫిబ్రవరి8. నవభూమి.**డిల్లీ లో బీజేపీ ఘన విజయం సాధించిన సందర్భంగా డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం పట్టణం గడియార స్తంభం సెంటర్ వద్ద జిల్లా బిజెపి అధ్యక్షులు అడబాల సత్యనారాయణ ఆధ్వర్యంలో బీజేపీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ. మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర ఉపాధ్యక్షులు మానేపల్లి అయ్యాజీ వేమా, జాతీయ కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు నల్లా పవన్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిల్లీ ప్రజల అవినీతి ఆమ్ ఆద్మీ పాలన కు చమర గీతం పాడారని అన్నారు. అనేక స్కాం లకు పాల్పడిన అరవింద్ కేజ్రీవాల్ ను డిల్లీ ప్రజలు మట్టికరిపించారన్నారు . 27 సంవత్సరాల నిరీక్షణ తరువాత దేశ రాజధాని లో బీజేపీ జెండా ఎగురవేసిందని అన్నారు. డిల్లీ ప్రజల ఆప్ ను చీపురు తో వూడ్చేసార న్నారు. దేశం నరేంద్ర మోడీ, అమిత్ షా నేతృత్వంలో ప్రగతి పథంలో దూసుకుపోతోందని డిల్లీ ప్రజల అభివృద్ధికి బాటలు వేశారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిల్డింగ్ వర్కర్స్ కన్వీనర్ ఆకుల వీరబాబు, సీనియర్ నాయకులు ఆర్వీ నాయుడు, జిల్లా వైస్ ప్రెసిడెంట్ అయ్యల భాషా, జిల్లా కిసాన్ మోర్చా వైస్ ప్రెసిడెంట్ గోకరకొండ గంగన్న స్వామి, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి వేగి వెంకటేశ్వరరావు, ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు పసుపులేటి మహాలక్ష్మి, అమలాపురం రూరల్ యువమోర్చా అధ్యక్షుడు బొంతు శివాజీ, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షులు చిలకమర్రి కస్తూరి, మోకా సుబ్బారావు,కటికిరెడ్డి తమ్మయ్య నాయుడు, జంగా రాజేంద్ర కుమార్. కాళ్ళకూరి గోపి, యనమదల వెంకటరమణ పాల్గొన్నారు.



## అత్యంత వైభవంగా లక్ష్మినరసింహ స్వామి

# కళ్యాణ మహోత్సవం













**అమలాపురం . ఫిబ్రవరి 8. నవభూమి .**అంబేద్కర్ కోనసీమజిల్లా సఖినేటిపల్లి గ్రామంలో వేంచేసి వున్న లక్ష్మి నరసింహస్వామి వారి దేవస్థానం ప్రాంగాణంలో శుక్రవారం రాత్రి స్వామి వారి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా ప్రభుత్వ పరంగా జరిగింది.అనాదిగా వస్తున్న సాంప్రదాయం ప్రకారం పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు కుచెందిన ఆలయ స్థాపకులు కుటుంబానికి చెందిన రాజా కలిదిండి కుమార రాజుగోపాల రాజా బహుదూర్ వారితరుపున మరియు అర్చక స్వాములు అమచమవారితరపున వివాహ కర్తలుగా వ్యవహరించి ముందుగా స్వామి వారిని తదుపరి అమచమవారిని వేదపండితుల అర్చకుల మంత్రోచ్చారణల నడుమ అర్చకులు వేరు వేరుగా పల్లకిలెలో కళ్యాణ మండపానికి తీసుకువచ్చారు. రాత్రి 12.55 నిమిషాలకు మృగశిర నక్షత్ర యుక్త వృచ్చిక లగ్న మందు శ్రీ స్వామివారి కళ్యాణం జరిగింది. అంతకుముందు సాయంత్రం నాలుగు గంటలకు శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి వాహనంపై గ్రామోత్సవం రాత్రి ఎనిమిది గంటలకు కంచుగరుడ వాహనంపై స్వామివారిని మాడవీధిలు ద్వారా ఊరేగించి కళ్యాణ మండపానికి తీసుకువచ్చారు. ఉత్సవ కమిటి సభ్యులు నాయకులు స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. సుమ్ముహర్త సమయం లో జీలకర్ర బెల్లం మిశ్రమం శిరస్సు పై ఉంచడం మాంగళ్య ధారణ తలంబ్రాల ఘట్టాలు ఆద్యంతం అహుతులైన భక్తులను విశేషంగా ఆ కట్టుకున్నాయి. ఈ కార్య క్రమంలోప కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ దంపతులు జె సి టి నిశాంతి రాజోలు ఎం ఎల్ ఎ దేవ వరప్రసాద్ జిల్లా ఎస్ పి బి కృష్ణారావు దంపతులు ఆర్ డి ఓ కె మాధవి కొత్తపేట ఆర్ డి ఓ పి శ్రీ కర్ ఆలయ ఇ ఒ సత్యనారాయణ ఆలయ చైర్మన్ కలిదిండి కుమార రామ గొపాల రాజా బహదూర్ పాల్గొన్నారు.

# అవయవదానంతో అమరత్వం

**బాపట్ల - నవభూమి** : అవయవదానంతో అమరత్వం పొంది మనుషులు చిరంజీవులుగా మారవచ్చు అని ప్రభుత్వ ఏరియా వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ కె.సిద్ధార్థ పిలుపునిచ్చారు.ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అవయవదానంపై అపోహలు వీడి ప్రతి ఒక్కరు అవయవదానం చేయడానికి ముందుకు రావాలన్నారు.అవయవ దాతల కోసం దేశవ్యాప్తంగా లక్షలాదిమంది ఎదురుచూస్తున్నారు.అవయవ దానం ద్వారా వారందరికీ పునర్జన్మ ప్రసాదించవచ్చున్నారు.మరణం తర్వాత,శరీరదానం వైద్య రంగ పరిశోధనలకు,కొత్త ఆవిష్కరణలకు దోహదపడుతుందన్నారు.శనివారం అవయవదానంపై ఫోరం ఫర్ బెటర్ బాపట్ల వారు ప్రచురించిన కరపత్రాలను హాస్పటల్ సూపర్డెంట్ వైద్య సిబ్బందితో కలిసి ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఫోరం కార్యదర్శి డాక్టర్ పిసి సాయిబాబు, హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



నవభూమి



# పాలకొల్లు నర్సాపురం గురుకుల పాఠశాలలో ఘనంగా విద్యార్థుల ఆత్మీయ సమావేశం





**దెందులూరు ఫిబ్రవరి 8 నవభూమి** జూనియర్ సీనియర్ అనే తేడా లేకుండా విద్యార్థులందరూ కలిసిమెలిసి బాగా చదువుతూ అభివృద్ధి చెందాలని కుటుంబానికి ఇంటికి దూరంగా ఉంటున్న విద్యార్థిని విద్యార్థులు హాస్టల్లో అన్నదమ్ములు వలె ఉండాలని పాలకొల్లు నర్సాపురం గురుకుల పాఠశాల వార్డెన్ అన్నారు. శనివారం పాలకొల్లు నరసాపురం లోని ప్రభుత్వ గురుకుల పాఠశాలలో అయ్యప్ప రాజు గూడెం శివారు ప్రగతిపురం కాలనీకి చెందిన అసిస్టెంట్ కరెంట్ హెల్పర్ కంచర్ల చంద్రరావు .శ్రీమతి వెంకటేశ్వరమ్మల దంపతుల కుమారులు తొమ్మిదో తరగతి చదువుతున్న కంచర్ల కార్తీక్. 8వ తరగతి చదువుతున్న కంచర్ల హరిబాబుల జన్మదిన వేడుకలను తోటి విద్యార్థులతో కలిసి కంచర్ల చంద్రరావు జన్మదిన వేడుకలు విద్యార్థులు అందరితో కలిసి నిర్వహించారు. తోటి విద్యార్థులతో కలిసిమెలిసి అన్నదమ్ముల వలె ఉండాలని రకరకాల ప్రాంతాల నుండి రకరకాల మనసత్వాలతో వచ్చినప్పటికీ దేవాలయం లాంటి విద్యాలయంలో అందరూ కలిసిమెలిసి జీవించాలని క్రమశిక్షణ పట్టుదలతో బాగా చదివి ఉన్నత స్థానాల్లోకి వెళ్లాలని ప్రతి తల్లిదండ్రులు కోరుకుంటారని తల్లిదండ్రుల ఆశయాలు ప్రకారం అందరూ బాగా చదివి అభివృద్ధి చెందాలని చంద్రరావు వెంకటేశ్వరమ్మలు కోరారు

# భాజపాకే పట్టం కట్టిన ఢిల్లీ ప్రజలు

## జిల్లా భాజపా పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు

**దెందులూరు ఫిబ్రవరి 8 నవభూమి** దేశంలో భారతీయ జనతా పార్టీ రోజురోజుకీ బలోపేతం అవుతుందని దీనికి నిదర్శనమే ఢిల్లీలో సైతం ప్రజలు భారతీయ జనతా పార్టీకి బ్రహ్మరథం పట్టారని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొవ్వలి గ్రామ ప్రముఖులు తపన స్వచ్ఛంద సంస్థల చైర్మన్ గారపాటి సీతారామాంజనేయ జిల్లా భార్యాపాధ్యాయులు చౌటుపల్లి విక్రమ కిషోర్ . భారతీయ జనతా పార్టీ దెందులూరు అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ గుమ్మడి వెంకట చైతన్య కృష్ణ అన్నారు.దేశ రాజధాని అయిన ఢిల్లీ సైతం భాజపా పార్టీ ప్రభుత్వం గెలుచుకుందని. హోరాహోరీగా జరిగిన ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి ఢిల్లీ ప్రజలు బ్రహ్మరథం పట్టడం చాలా ఆనందంగా ఉందని ఏపీలోనూ భారతీయ జనతా పార్టీకి విజయం రాబోతుందని . భారతీయ జనతా పార్టీ నాయకులు దెందులూరు ఏలూరు పార్టీ కార్యాలయాలలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో భాజపా ఢిల్లీ పీఠంను దక్కించుకున్న సందర్భంగా నాయకులు కార్యకర్తలతో కలిసి గారపాటి సీతారామాంజనేయ చౌదరి. చౌటుపల్లి విక్రమ్ కిషోర్ గుమ్మడి వెంకట చైతన్య కృష్ణ. చీకటి ప్రభువు తదితర నాయకుల కార్యకర్తల ఆధ్వర్యంలో స్వీట్లు పంపిణీ చేశారు .ఢిల్లీ ఎన్నికలలో బీజేపీ తరుపున ప్రచారం చేసిన మన రాష్ట్ర డిప్యూటీ సీఎం జనసేన అధినేత శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ కు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ. అమిత్ షా లకు నాయకులకు అభినందనలు ధన్యవాదాలు తెలిపారు



## ఢిల్లీలో 27 ఏళ్ల తర్వాత బీజేపీ విజయం..

# బిజెపి నాయకుల హర్షం

◆ నెల్లూరులో సంబరాలు జరుపుకున్న బిజెపి నాయకులు





**నెల్లూరు,ఫిబ్రవరి 8,(నవభూమి)::** భారతీయ జనతా పార్టీ (బీజేపీ) 27 ఏళ్ల తర్వాత ఢిల్లీలో ఘన విజయం సాధించడంతో నెల్లూరు జిల్లా బీజేపీ కార్యాలయంలో స్వీట్లు పంచి, టపాకాయలు కాల్చి విజయోత్సవాలు నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్నాటి ఆంజనేయ రెడ్డి మాట్లాడుతూ, ఢిల్లీ ప్రజలు కేజ్రీవాల్ ప్రభుత్వ అవినీతికి గట్టి బుద్ధి చెప్పారని, మోడీ నాయకత్వాన్ని కోరుకుంటూ స్పష్టమైన తీర్పు ఇచ్చారని చెప్పారు.కేజ్రీవాల్ పాలనలో విఫలమైన పలు సమస్యలు, ముఖ్యంగా పొల్యూషన్ సమస్య, ప్రజల ఆగ్రహానికి కారణమయ్యాయని పేర్కొన్నారు.రాష్ట్ర సెల్స్ ఇన్‌చార్జ్ పి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ ఢిల్లీ ప్రజలు అవినీతికి గట్టి సమాధానం ఇచ్చి, అభివృద్ధిని పట్టం పట్టే దిశగా బీజేపీకి భారీ మద్దతు ఇచ్చారని పేర్కొన్నారు.ప్రధాని నరేంద్ర మోడీ ఎక్కడ అభివృద్ధి ఉంటదో,అక్కడ ప్రజలు మద్దతిస్తారని చెప్పినట్లుగానే ఎన్డీఏ పాలనలోకి ఢిల్లీ చేరిందని తెలిపారు.భారతదేశ రాజధాని ఢిల్లీ, మోడీ నేతృత్వంలో మరింత అభివృద్ధి చెంది, ప్రపంచంలోనే ఓ ప్రగతిశీల రాజధానిగా మారుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రత్యేకంగా తెలుగు ప్రజలు కూడా ఎన్డీఏ వైపు మొగ్గు చూపి,బీజేపీ విజయానికి సహకరించారని తెలిపారు.తెలంగాణలో కూడా ఎన్డీఏ బలం పెరుగుతోందని,దేశవ్యాప్తంగా మహారాష్ట్ర, హర్యానా,ఢిల్లీ వంటి ప్రాంతాల్లో బీజేపీ విజయపరంపర కొనసాగుతోందని తెలిపారు. అవినీతి పాలనకు, కుటుంబ రాజకీయాలకు ప్రజలు వ్యతిరేకంగా తీర్పు ఇవ్వడం దేశ ప్రజల స్ఫూర్తిదాయక నిర్ణయం అని అభిప్రాయపడ్డారు."కేజ్రీవాల్ అవినీతిని ప్రజలు ఖండించారు.దేశవ్యాప్తంగా మోడీ 3.0 గెలుపు ఖాయం. ప్రజల ఆశీర్వాదంతో బీజేపీ అన్ని రాష్ట్రాల్లోనూ విజయతీరాలకు చేరుకుంటోంది" అని అన్నారు.కందికట్ల రాజేశ్వరి మాట్లాడుతూ ఆప్ ప్రభుత్వాన్ని ఆఫ్ చేసి ప్రతి మహిళా కూడా ఈరోజు ఢిల్లీలో ఆనందోత్సవాలతో ఉన్నారని, ఆంధ్రప్రదేశ్ తరపున ఢిల్లీ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు.జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్ మాట్లాడుతూ ట్రాఫిక్ సహా పలు సమస్యలకు బీజేపీ అధికారం చేపట్టి పరిష్కారం చూపుతుందని,ఢిల్లీ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం విజయ్ కుమార్ జిల్లా ఉపాధ్యక్షులు నరసింహనాయుడు ఎన్సీ పెంచలయ్య,జిల్లా కార్యదర్శులు పరుశురాం చిలకా ప్రవీణ్ కుమార్,సుధాకర్ రెడ్డి, కుప్పా ప్రసన్న,మండల అధ్యక్షులు మింగ కిరణ్ మదన్, సుధీర్ ,గుంజి శ్రీనివాసులు,ఓబీసీ మోర్చ జోనల్ ఇంచార్జ్ ముక్కు రాధాకృష్ణ గౌడ్,హర్షవర్ధన్ రాములు గంటా విజయశ్రీ సత్యనారాయణ లెక్కల రాజశేఖర్ రెడ్డి,ముని సురేష్,శ్రీనివాసులు, సుబ్బారావు,కిరణ్,నారాయణా,అవినాష్ నాయుడు,రాధాకృష్ణారెడ్డి,ప్రదీప్,నాయకులు,కార్య కర్తలు పాల్గొన్నారు.

# 30వ డివిజన్‌లో దోమలపై దండయాత్ర





**నెల్లూరు,ఫిబ్రవరి 8,(నవభూమి)::** తెలుగుదేశం పార్టీ 30వ డివిజన్ ఇంచార్జ్ ఆషిక్ అలీఖాన్ ఆధ్వర్యంలో 30వ డివిజన్ లోని చంద్రబాబు నగర్ బి బ్లాక్ లో ఆయిల్ బాల్స్,సైడ్ డ్రైన్లలో స్ప్రేయర్ మిషన్స్ ద్వారా కిరోసిన్ స్ప్రే చేశారు. ఈ సందర్భంగా ఆషిక్ అలీఖాన్ నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి,టీడీపీ రాష్ట్ర నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పిలుపు మేరకు 30వ డివిజన్ చంద్రబాబు నగర్ బి బ్లాక్ దోమలపై దండయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఆయిల్ బాల్స్,సైడ్ డ్రైన్లలో స్ప్రేయర్ మిషన్స్ ద్వారా కిరోసిన్ స్ప్రే చేయడం జరిగిందని,30 డివిజన్ నందు ఉన్న అన్ని ఏరియా లో దోమల బెడదా లేకుండా చర్యలు చేపట్టాలి అని శానిటేషన్ సిబ్బందిని కోరడం జరిగిందన్నారు.నెల్లూరు రూరల్ ప్రజలు ఎదుర్కొంటున్న ముఖ్య సమస్య పై రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి దోమలపై దండయాత్ర అనే ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టడం ఎంతో సంతోషమని స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ క్లస్టర్ 8ఇంచార్జ్ మన్నేపల్లి రఘు,తెలుగుదేశం పార్టీ 30 డివిజన్ అధ్యక్షులు మన్నెమాల శ్రీనివాసులు రెడ్డి,మాజీ ఏఎంసీ చైర్మన్ కూకటి హరిబాబు యాదవ్,మాజీ రజక కార్పొరేషన్ డైరెక్టర్ యానాదయ్య,మైనార్టీ నాయకులు జమీర్ భాయ్,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దొమ్మరాజు ఓబుల్ రాజు , రూరల్ మహిళా ఉపాధ్యక్షురాలు పల్లిపాటి వెంకటలక్ష్మి,స్థానిక నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

# బి-ఫారం అందుకున్న ఎమ్మెల్సీ అభ్యర్థి రాజశేఖర్

**అమలాపురం.ఫిబ్రవరి8. నవభూమి.** ఉభయ గోదావరి జిల్లాల ఎన్డీఏ కూటమి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేరా. బత్తుల రాజశేఖర్ శనివారం బీఫారం అందుకున్నారు. అమరావతిలోని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పళ్ళ శ్రీనివాస్ వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణ లు. బి ఫారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కేంద్రం సాంకేతిక సహాయ మంత్రి చంద్రశేఖర్ పలువురు పార్టీ నేతలు తదితరులు . ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## బోరు మోటార్ మెకానికులకు బ్యాగులు పనిముట్లు క్యాలెండర్లు డైరీలు అందజేసిన బాదంపూడి రమేష్ బాబు





**దెందులూరు ఫిబ్రవరి 8 నవభూమి** దేశంలో మోసం చేయడం తెలియని ఒకే ఒక్కరు రైతు మాత్రమేనని అలాంటి రైతుకు నాణ్యమైన అతి తక్కువ ధరకు నాణ్యమైన అతి ఎక్కువ కాలం మన్నిక ఇచ్చే వ్యవసాయానికి సాబార్ మరియు లూబి మోటార్లను అందిస్తున్నామని సాబర్ మరియు లూబీ మోటార్స్ సరఫరా డీలర్ సుజాత ఇంజనీరింగ్ వర్క్ అధినేత బాదంపూడి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బాదంపూడి రమేష్ బాబు అన్నారు. శనివారం ఏలూరు జిల్లా వ్యాప్తంగా దెందులూరు నియోజకవర్గం పరిధిలోని వ్యవసాయ బోరుల మెకానికులకు బాదంపూడి రమేష్ బాబు బ్యాగులను క్యాలెండర్ డైరీలను అందజేశారు. అది తక్కువ ధరకే నాణ్యమైన విద్యుత్ బోరు మోటార్లను అందిస్తున్నామని రమేష్ బాబు అన్నారు. లాభాలతో సంబంధం లేదని రైతుల అభివృద్ధి సంక్షేమం వారు మరింత అభివృద్ధి చెందాలని తపనతో సుజాత ఇంజనీరింగ్ వర్క్ షాపుల ద్వారా సేవలను అందిస్తున్నామని బాదంపూడి రమేష్ బాబు తెలిపారు

## డిల్లీలో ప్రజలు తగిన తీర్పు ఇచ్చారు

### బిజెపి విజయం సాధిస్తేనే అభివృద్ధి సాధ్యమని భావించి ప్రజలు బీజేపీకే పట్టం కట్టారు

### డిల్లీలో చంద్రబాబు ఎన్నికల ప్రచారం నిర్వహించిన ప్రాంతాల్లో బిజెపి వైపే ఓటర్లు మొగ్గు

### మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి



**అనంతపురం జనవరి 08 నవభూమి** అభివృద్ధి చేసే బిజెపి పార్టీకే ఢిల్లీ ప్రజలు పట్టం కట్టారని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. ఢిల్లీ ఎన్నికల ఫలితాలపై మాజీ మంత్రి పుట్టపర్తి టిడిపి కార్యాలయంలో శనివారం మీడియాతో మాట్లాడారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం లో ప్రధాని నరేంద్ర మోడీ పాలనపై ప్రజలు ఎంతో విశ్వాసం ఉంచారని అందుకే డీల్లీ ఓటర్లు బిజెపికి ఓటు వేసి అత్యధిక స్థానాలను అందించిన ఢిల్లీ ప్రజలను అభినందిస్తూ వారికి మాజీ మంత్రి కృతజ్ఞతలు తెలియజేశారు. డిల్లీలో 27 ఏళ్లు తర్వాత బిజెపి కి ఆ రాష్ట్ర ప్రజలు పట్టం కట్టారని అందుకు ప్రధాన కారణం దేశంలో జరుగుతున్న అభివృద్దే అన్నారు. ప్రపంచ దేశాలన్నీ ప్రధాని నరేంద్ర మోడీ పాలనపై దృష్టి సాధించారని కొనియాడారు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసిన ఢిల్లీ ఎన్నికల ప్రచారంలో అన్నిచోట్ల బిజెపి అభ్యర్థులు గెలుపొందారని గుర్తు చేశారు. ఆ ప్రాంత ప్రజలు ఎంతో మంచి ఆలోచన చేసి అభివృద్ధి చేసే ప్రభుత్వాన్ని ఎన్నుకున్న ఢిల్లీ ప్రజలు ఎంతో తెలివిగలవారని కొనియాడారు. భవిష్యత్తులో దేశంలో ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వాలతోనే అభివృద్ధి సాధ్యమని ప్రజలు భావిస్తున్నారని అందుకు ఢిల్లీ తీర్పే ఉదాహరణ అని పేర్కొన్నారు.

## నేడు జర్నలిస్టులకు యజ్ఞ హాస్పటల్

# ఉచిత వైద్య శిబిరం

**బాపట్ల - నవభూమి :** యజ్ఞ హాస్పటల్ ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా జర్నలిస్టులకు,వారి కుటుంబ సభ్యులకు ఆదివారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశామని ఆదివారం బెల్లంకొండ యజ్ఞ శ్రీకాంత్ తెలిపారు. యజ్ఞ హాస్పటల్‌ను స్థాపించి రెండు సంవత్సరాలు దిగ్విజయంగా పూర్తి చేసుకున్న సందర్భంగా,జర్నలిస్టులకు వారి కుటుంబ సభ్యులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి మందుల అందజేస్తామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాన్ని బాపట్ల విజయలక్ష్మీపురం రోటరీ క్లబ్‌లో ఏర్పాటు చేశామన్నారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఉంటుందన్నారు. ఉచిత వైద్య శిబిరంలో రక్తపరీక్షలు,బీపీ,షుగర్,ఈసీజీ,జనరల్ ఫిజిషియన్ కన్సల్టేషన్ లాంటి సేవలు అందిస్తామని పేర్కొన్నారు. పాత్రికేయులు ప్రభుత్వానికి,ప్రజా ప్రతినిధులకి,నాయకులకి మధ్య వారధిగా ఉంటూ జర్నలిస్టులు నిరంతరం వారి సేవలు అందిస్తున్నారన్నారు. ఆరోగ్యాన్ని పరిరక్షించేందుకు మా వంతు సహాయం అందిస్తున్నామని తెలిపారు. ఈ అవకాశాన్ని బాపట్ల జిల్లాలోని పాత్రికేయ మిత్రులు వారి కుటుంబ సభ్యులు వినియోగించుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాల కొరకు 7331132203, నంబర్ ఫోన్ చేసి తెలుసుకోగలరన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులు పూర్తిగా వినియోగించుకుని ఆరోగ్యాన్ని మెరుగుపర్చుకోవాలని కోరారు.

డాక్టర్ బెల్లంకొండ యజ్ఞ శ్రీకాంత్



## బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో

# ఉచిత వైద్య శిబిరం






**బాపట్ల - నవభూమి :** బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్స్ అపోలో స్పెక్ట్రా హాస్పిటల్,చీరాల వారి అనుసంధానంతో ఉచిత వైద్య శిబిరం శనివారం జరిగింది. ఈ సందర్భంగా బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ ప్రెసిడెంట్ ముప్పలనేని శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ శిబిరం యొక్క ముఖ్య ఉద్దేశం విద్యార్థులకు, అధ్యాపకులకు, బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ సభ్యులకు వైద్య సేవలను అందించి ఆరోగ్యం మీద అవగాహన కల్పించుట కొరకు ఈ ఉచిత వైద్య శిబిరం నిర్వహించామని తెలిపారు. బాపట్ల ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి మానం నాగేశ్వరరావు మాట్లాడుతూ యువత వివిధ రుగ్మతలకు గురిఅవుతున్నారని ఆదిలోనే తెలుసుకొని విముక్తి పొందాలని తెలిపారు. అపోలో స్పెక్ట్రా హాస్పిటల్‌లోని సీనియర్ వైద్యులు డాక్టర్ రవి కిరణ్ మాట్లాడుతూ మా లక్ష్యం సమాజానికి నాణ్యమైన ఆరోగ్య సంరక్షణను తీసుకురావటం యువకులలో ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించేలా చేయడం ముఖ్య ఉద్దేశం ఉన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ షేక్ నజీర్ మాట్లాడుతూ వందలాదిమంది అధ్యాపకులు,అధ్యాపక కేతర సిబ్బంది,విద్యార్థులు వైద్య సేవల ద్వారా ప్రయోజనం పొందడంతో ఈ శిబిరానికి అద్భుతమైన స్పందన లభించిందని తెలిపారు. వైద్య సిబ్బంది బృందం సాధారణ తనిఖీలు,రక్తపోటు పర్యవేక్షణ,రక్తంలో చక్కెర,కొలెస్ట్రాల్ పరీక్షలు,ఎముకల దృఢ నిర్ధారణ పరీక్ష ,ఈసీజీ వివిధ ఆరోగ్య సమస్యల కోసం సంప్రదింపులతో సహా సమగ్ర ఆరోగ్య పరీక్షలను నిర్వహించరాని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిపుణుల్కైన వైద్య బృందం,గైనకాలజీ డాక్టర్ నిరూపమ,ఎండి జనరల్ మెడిసిన్ డాక్టర్ గోపివర్మ,ఆర్థోపెడిక్ ఎమ్మెస్ డాక్టర్ రంగనాథరెడ్డి,బిడిఎస్ డెంటల్ డాక్టర్ సజ్జన పాల్గొని వైద్య శిబిరానికి వచ్చిన అందరికీ తగిన సూచనలు ఇచ్చి ఉచిత మందుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ వైస్ ప్రెసిడెంట్-1 కారుమంచి వెంకట్రావు,వైస్ ప్రెసిడెంట్ 2,పారేపల్లి చంద్రశేఖర్, జాయింట్ సెక్రెటరీ దొడ్డపనేని వెంకయ్య చౌదరి,ట్రెజరర్ కోట వీర బ్రహ్మయ్య,గవర్నింగ్ బాడీ సభ్యులు,కళాశాల డీన్ స్టూడెంట్ అఫైర్స్ ప్రొ.డి .నిరంజన్ బాబు,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్.కే రాజేంద్ర, అపోలో స్పెక్ట్రా హాస్పిటల్ సిబ్బంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ కళాశాల సిబ్బంది పాల్గొనారు.



# ఇరువురికే గ్రామాన్ని ఆన్లైన్ చేసిన అధికారులు

**పాఠశాలలు . గృహములు రిజిస్ట్రేషన్ చేయించుకున్న వైనం**

**ముద్దాయిని అరెస్ట్ చేసిన ఎస్ఐ.**

**ముద్దాయి గడ్డం సుబ్బయ్య కి 14 రోజులు రిమాండ్ విధించింది**






**ఎర్రగొండపాలెం:** పుల్లలచెరువు మండలంలోని సిద్ధన పాలెం గ్రామంలో గ్రామస్తులు నిర్మించుకున్న ఇల్లు మరియు ఇల్లు స్థలాలు అదేవిధంగా ప్రభుత్వ స్కూలు ఉన్నటువంటి స్థలం ఇసుక త్రిపురవర%శీ% రెవెన్యూ ఇలాకాలోని సర్వేనెంబర్ 296 లో ఉన్న ఎకరం 8.32 సెంట్ల భూమిని సిద్ధన పాలెం గ్రామానికి చెందిన గడ్డం సుబ్బయ్య మరియు కొల్లి వీరబ్రహ్మయ్య అనే ఇద్దరు పేర్లపై మోసపూరితంగా ఆన్లైన్ చేయించుకొని, వాటిని ఎర్రగొండపాలెం సహకార బ్యాంకు నందు తనకా పెట్టి లోన్ పొంది ఉన్నారని, ఆ విషయం తెలుసుకున్న ఇంటి స్థలాలు ఉన్న గ్రామస్తులు ఆ విషయం గురించి పై అధికారులు వద్దకు వెళ్ళినారని. తేదీ 7.2.2025న ఉదయం గడ్డం సుబ్బయ్య . మాగులూరి లక్ష్మమ్మ అను మహిళా పట్ల అసభ్యకరంగా బూతులు తిట్టి, చంపుతానని బెదిరించి దాడి చేయబోయాడని ఇచ్చిన ఫిర్యాదు మేరకు . ఎల్.సంపత్ కుమార్ పుల్లలచెరువు ఎస్ఐ కేసు నమోదు చేసి ముద్దాయి అయినా గడ్డం సుబ్బయ్యను అరెస్టు చేసి మార్కాపురం కోర్టు మ్యాజిస్ట్రేట్ వారి ముందు హాజరుపరచగా, కోర్టు ముద్దాయి గడ్డం సుబ్బయ్యకి 14 రోజులు రిమాండ్ విధించినది

# నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యం

**బాపట్ల - నవభూమి :** విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యమని విద్యుత్‌శాఖ పట్టణ ఏఈ సాయి శ్రీనివాస్ తెలిపారు. శనివారం పట్టణంలోని అన్ని వార్డుల్లో విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మల తొలగించి,ఆయా ప్రాంతాల్లోని విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ల పనితీరుతో పాటు మరమత్తు పనులు చేపట్టారు. వార్డుల వారీగా విద్యుత్ లైన్మెన్లు,సిబ్బంది ప్రత్యేక బృందాలుగా పనులు నిర్వహించారు. విజయలక్ష్మి పురం,రైలుపేట,శారదాపురి కాలనీ,మూర్తిరక్షణ నగర్,త్యాగరాయ నగర్,దగ్గుమల్లెవారిపాలెం,దర్శి పెద్ద మస్తాన్ నగర్‌తో పాటు పలు ప్రాంతాలో మరమ్మత్తుల పనులు జరిగాయన్నారు.



## పోలీస్ శాఖను ప్రజలకు

# చేరువ చేసేందుకు పల్లెనిద్ర

**బాపట్ల - నవభూమి :** పోలీస్ శాఖ ను ప్రజలకు చేరువ చేసేందుకే పల్లె నిద్ర నిర్వహిస్తున్నట్లు అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్ అన్నారు. బాపట్ల మండలంలోని నందిరాజుతోట వద్ద గల హైదర్‌పేట గ్రామంలో జరిగిన పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు,ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానం ప్రజలలోకి తీసుకు వెళ్లేందుకు,రక్షణ పరంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు,అసాంఘిక కార్యకలాపాల గురించి ఖచ్చితమైన సమాచారం తెలుసుకునేందుకు పల్లెనిద్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ద్విచక్ర వాహనాలపై ప్రయాణించేవారు హెల్మెట్ విధిగా ధరించాలన్నారు. ఏదైనా అనుకోని రోడ్డు ప్రమాదంకు సంబంధించిన తలకు,మెడ భాగాలకు గాయాలు కాకుండా హెల్మెట్ రక్షిస్తుందన్నారు. తద్వారా ప్రాణాపాయం నుండి బయటపడే అవకాశం ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాల గురించి మోటార్ వాహన చట్టాల గురించి అవగాహన కలిగి


అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్

ఉండాలని సూచించారు. ప్రస్తుత సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని కొంతమంది వ్యక్తులు సైబర్ నేరాలకు పాల్పడుతున్నారన్నారు. వాట్సాప్‌లో టెలిగ్రాములో వచ్చే తెలియని లింకులను క్లిక్ చేయడం,ఫోన్ నెంబర్లకు వచ్చే ఓటీపీలను ఇతరులకు చెప్పడం వంటివి చేయరాదని సూచించారు. సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయి నగదు పోగొట్టుకున్నట్లయితే వెంటనే 1930 నెంబర్‌కు కాల్ చేసి సమాచారం అందించాలన్నారు. సైబర్ నేరానికి గురి అయిన 24 గంటల్లోపు ఫిర్యాదు చేస్తే మీ నుండి సైబర్ నేరగాళ్లు దొంగలించబడిన నగదును మొత్తం ఫ్రీజ్ చేయడానికి ఎక్కువ అవకాశం ఉంటుందన్నారు. సమయం గడిచేకొద్దీ నగదు తిరిగి పొందడం చాలా కష్టంగా మారుతుందని తెలిపారు. కావున సైబర్ నేరగాళ్ళ బుట్టలో పడకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల రూరల్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు,ఎస్సై శ్రీనివాసులు,స్టేషన్ సిబ్బంది,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# తీరప్రాంత సంరక్షణ మనందరి బాధ్యత

**బాపట్ల - నవభూమి :** తీర ప్రాంత సంరక్షణ బాధ్యత మనందరిపై ఉందని అఖిలభారత సీమ జాగారణ మంచ్ సంయోజక్ నాయకులు మురళీధర్ తెలిపారు. 20వ రాష్ట్ర సర్వసభ్య సమావేశాలు మత్స్యకార సంక్షేమ సమితి ఆధ్వర్యంలో శీలంవారిపాలెంలో హితైషిని కార్యాలయంలో శనివారం జరిగింది. మత్స్యకార సంక్షేమ సమితి గత 20సంవత్సరాలుగా మత్స్యకార గ్రామాలపై దృష్టి సారించి మత్స్యకారుల సంక్షేమం,అభివృద్ధి కోసం పనిచేస్తుందన్నారు. ఈ ప్రపంచంలో కులవృత్తులలో అత్యంత ప్రమాదకరమైనది సముద్రంలో చేపల వేట అన్నారు. వేటకు వెళ్లే సమయంలో సముద్ర కెరటాలు దాటి ఎదురు వెళ్లే వేట చేపడుతారన్నారు. కెరటాల మధ్యలో బోటు తిరగబడి చనిపోయిన వారు చాలామంది ఉన్నారన్నారు. ఆపదను ఎదుర్కొనేందుకు వీరందరికీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఫిషర్ మెన్ లైఫ్ సేవింగ్ సేఫ్టీ టెక్నిక్ కోర్సులు(లైఫ్‌సేవింగ్)లో శిక్షణ ఇప్పించాలన్నారు. చీరాల,బాపట్ల మండలాల మధ్యలో ఉన్నటువంటి అడవిపాలెం పంచాయితీలో ఈపురుపాలెం స్ట్రైట్ కట్ కాలవను పూడిక తీయించి ఆ కాలవలో బోట్లు కట్టుకునే వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు ప్రయత్నం చేయాలన్నారు. సముద్ర వ్యాపారాలు మత్య సంపద ఉత్పత్తుల వ్యాపారాలు ఎగుమతుల్లో వస్తున్నటువంటి లాభాల్లో 25 శాతం రాయితీని మత్య శాఖ అభివృద్ధికి కాకుండా మత్స్యకారుల అభివృద్ధికి కేటాయించి విద్య,ఆరోగ్య సామాజిక భద్రత అభివృద్ధికి ఉపయోగించాలన్నారు. తీర ప్రాంతంలో వేట నిబంధనలను వదిలి కడలూరు నుంచి పెద్ద స్పీడ్ బోట్లు వచ్చి ఆంధ్ర ప్రాంతంలో దౌర్జన్యంగా వేటాడుతూ దాడులు చేస్తూ నష్టం కలిగిస్తున్నారని చట్టబద్ధమైన న్యాయం చేయాలన్నారు. రూ.30 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించి వేటకు వెళ్లిన మత్స్యకారులు మరణిస్తే పార్థివ దేహాన్ని చివరి చూపు కోసం స్వగ్రామానికి ప్రభుత్వ ఖర్చుతో రప్పించాలన్నారు. దహన సంస్కారాల కోసం తక్షణ ఆర్థిక






సాయం అందించాలన్నారు. తీరప్రాంత మత్స్యకార పంచాయతీల్లో హైస్కూలు లేని చోట కొత్తగా హైస్కూల్ ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్రంలో మత్యకారులకు అన్ని రంగాల్లో నామినేటెడ్ పదవులు ఇవ్వాలని,అలాగే కేంద్ర రాష్ట్ర మత్స్య శాఖల కమిటీలలో మెంబర్లుగా డైరెక్టర్లుగా ప్రతి జిల్లా నుంచి తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రాంత సంఘ చాలక్ హరి కుమార్ రెడ్డి,కోలంగారి పోలయ్య,రాష్ట్ర అధ్యక్షులు ఉమ్మడి మహేష్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పరిమెళ్ళ వాసు,26 జిల్లాల నుండి మత్స్యకార సంక్షేమ సమితి కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# ఆదాల ప్రభాకర్‌రెడ్డిని ఘనంగా సన్మానించిన నెల్లూరు రూరల్‌వైసిపి నాయకులు

**నెల్లూరు,ఫిబ్రవరి 8,(నవభూమి)::**నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పరిశీలికలు ఆదాల ప్రభాకర్ రెడ్డిని జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీ ప్రతినిధులు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,నూతనంగా పదవులు పొందిన ప్రతినిధులు,వైసిపి రూరల్ నియోజకవర్గం ఇంచార్జ్ ఆనం విజయకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదాల ప్రభాకర్ రెడ్డిని శాలువాలతో ఘనంగా సత్కరించి.. పుష్పగుచ్చాలు అందజేసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ మేరకు శనివారం ఆదాల క్యాంపు కార్యాలయంకు జిల్లా,రూరల్ వైఎస్సార్సీపీ నాయకులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. పార్టీ పదవులు పొందిన నూతన అధ్యక్షులకు,ఇతర పార్టీ ప్రతినిధులకు మాజీ ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేసి పార్టీ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు కలిసికట్టుగా ముందుకు సాగాలని సూచించారు. అనంతరం నెల్లూరు విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డిగారిని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు శాలువా కప్పి పుష్పగుచ్చాలు అందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు,నాయకులు,నెల్లూరు రూరల్ నియోజకవర్గ ప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యలు తక్షణమే పరిష్కారం

## దోర్నాలలో ప్రజా దర్బార్ - ఎరిక్షన్ బాబుకి సమస్యలను చెప్పుకున్న ప్రజలు

## సత్వర పరిష్కారానికి కృషి చేస్తామని హామీ










**ఎర్రగొండపాలెం:** దోర్నాల పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలోని ఆర్ . డి.టీ. ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొన్న యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు.దోర్నాల మండల ప్రజలు తమ తమ సమస్యలను ఎరిక్షన్ బాబు కు విన్నవించుకున్నారు. అక్కడే ఉన్న అధికారులకు ప్రజల సమస్యలను పరిష్కారం అయ్యేలా చూడాలని కోరారు. పింఛన్, స్థలాలు, రెవిన్యూ, పంచాయతీ సమస్యలు అధికంగా వచ్చాయి. వారం రోజుల వ్యవధిలో సమస్య పరిష్కారానికి కృషి చేయాలని అధికారులను ఎరిక్షన్ బాబు కోరారు..కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, టీడీపీ కూటమి నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.




# హిందుస్థాన్ కన్స్ట్రక్షన్స్‌ని ప్రారంభించిన రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి





**నెల్లూరు,ఫిబ్రవరి 8,(నవభూమి):**నెల్లూరు నగరంలోని స్థానిక రమేష్ రెడ్డి నగర్ మాధవయ్య ఫర్నిచర్స్ దగ్గర నూతన హిందుస్థాన్ కన్స్ట్రక్షన్స్ ప్రారంభానికి ముఖ్య అతిథిగా రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పాల్గొని.. ముస్లిం మతపెద్ద మౌలానా ఇలియాజ్,మౌలానా రవూఫ్,హాజీ షరీఫ్,అబ్దుల్ ముజీబ్ లతో కలిసి హిందుస్థాన్ కన్స్ట్రక్షన్స్ ని అట్టహాసంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ మైనార్టీ నేత షంషాద్దీన్ మాట్లాడుతూ సామాన్య మధ్యతరగతి ప్రజలను దృష్టిలో ఉంచుకుని వారి ఇంటి డిజైన్ ను అద్భుతంగా రూపొందించేందుకు హిందుస్థాన్ కన్స్ట్రక్షన్ ను ఏర్పాటు చేయటం అభినందనీయమన్నారు.హిందుస్థాన్ కన్స్ట్రక్షన్ అధినేత అబ్దుల్ ముజీబ్ లు మాట్లాడుతూ తమకు నిర్మాణ రంగంలో అపార అనుభవం ఉందని, ప్రతి ఒక్కరికి ఆకాంక్షలకు అనుగుణంగా తమ డిజైన్లు ఉంటాయన్నారు. మరిన్ని వివరాలకు 90630 11146ను సంప్రదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రియాజ్,అహ్మద్ బాషా,సుభాష్,తదితరులు పాల్గొన్నారు.

# విజేతను సత్కరించిన ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

**నెల్లూరు,ఫిబ్రవరి 8,(నవభూమి)::**విజయవాడలోని కృష్ణా నది 1.5 కిలోమీటర్ల క్రాసింగ్ రాష్ట స్థాయిలో పోటీలలో ద్వితీయ స్థానంలో నిలిచిన నెల్లూరు వాసి తులసి నాగరాజును కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సన్మానించారు.నెల్లూరు నగరంలోని టౌన్ హాలులో పెన్నా స్విమ్మర్స్ ఆక్వా డెవిల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.రాష్ట్ర స్థాయి స్విమ్మింగ్ పోటీలలో నెల్లూరు వాసికి ద్వితీయ బహుమతి దక్కడంపై ఆమె హర్షం వ్యక్తం చేశారు.నెల్లూరు జిల్లా నుంచి 33మంది రాష్ట్ర స్థాయి స్విమ్మింగ్ పోటీలలో పాల్గొనేలా శిక్షణ యిచ్చిన పెన్నా స్విమ్మర్స్ అసోసియషన్ నిర్వాహకులను ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో నలుబోలు వెంకట రమణా రెడ్డి, నలుబోలు అశోక్ రెడ్డి,నెల్లూరు రమణా త్రీడి, మునగాల నాగేశ్వరరావు,మేకల వెంకటేశ్వర్లు నాయుడు,మోపూరు పెంచలయ్య,కెవి సుధాకర్ రాజు,తదితరులు పాల్గొన్నారు.




# శ్రీ భీమ నాగలింగేశ్వర స్వామికి అలంకరణ

## అలంకరణ చేయించిన ఆర్కే బోర్వెల్స్ అధినేత ఏనుగు రామకృష్ణ



**దెందులూరు ఫిబ్రవరి 8 నవభూమి** మండలం లోని గాలాయగూడెం గ్రామంలో అత్యంత పవిత్రమైన శ్రీ భీమ నాగ లింగేశ్వర స్వామి వారి ఆలయంలో శనివారం గాలగుడి గ్రామానికి చెందిన ప్రముఖ యువ నేత ఆర్కే బోర్వెల్స్ అధినేత ఏనుగు రామకృష్ణ శివలింగానికి ప్రత్యేక అలంకరణ చేయించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున స్వామివారిని దర్శించుకున్నారు.

# పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**బాపట్ల - నవభూమి :** స్థానిక ఏవివి ఉన్నత పాఠశాలలో 1990-91 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు శనివారం పాఠశాల ఆవరణలో ఆత్మీయ సమ్మేళనం జరిగింది.34 సంవత్సరాల తర్వాత వారంతా ఒకచోట చేరి ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ ఆనందంగా గత స్మృతులను గుర్తుచేసుకొని పాఠశాలలో చదువు చెప్పిన ఉపాధ్యాయులను సన్మానించారు. నాటి ఉపాధ్యాయుల వలెనే నేడు మేమంతా ఉన్నత స్థానాల్లో ఉన్నామని పూర్వ విద్యార్థి అబ్దుల్ కరీం తెలిపారు.అనంతరం రిటైర్డ్ ఉపాధ్యాయిని ఉమా సుందరి మాట్లాడుతూ అప్పటి విద్యార్థులు ఉపాధ్యాయులు అంటే భయపడే వారిని,మంచి క్రమశిక్షణతో ఉండే వారిని,నేటి విద్యార్థులలో ఆ క్రమశిక్షణ లోపించిందన్నారు.అందరూ సాయంత్రం వరకు సరదాగా గడిపారు.ప్రతి ఏడాదికోసారి కలుసుకోవాలని నిర్ణయించారు.

# చోరీ కేసులో నిందితుడిని పట్టుకున్న పోలీసులు

**మాడుగుల ఫిబ్రవరి 8 నవభూమి** : మండలం లోని ఎమ్.కోటపాడు గ్రామం లోని ఈ నెల 2 వ తేదీన సుంకర ముత్యాల నాయుడు ఇంట్లో జరిగిన చోరీ కేసు ను పోలీసులు ఐదు రోజుల్లో చేదించారు.ఈ కేసు లోని వివరాల్లోకి వెళ్తే అనకాపల్లి డీఎస్పీ ఎమ్.శ్రావణి చెప్పిన వివరాల ప్రకారం ఈ నెల 2 వ తేదీన సుంకర ముత్యాల నాయుడు ఇంట్లో దొంగతనం జరిగిందని కేసు నమోదు చేశామని , ఈ కేసు లో అదే గ్రామానికి చెందిన పాస్టర్ గా పని చేస్తున్న నాతల రాజేష్ ను అనుమానితుడు గా గుర్తించి మాడుగుల ఎస్ఐ నారాయణ రావు అదుపులోకి తీసుకున్నారు.నిందితుడి దగ్గర నుంచి 1,42,000 రూపాయలను , 21 గ్రాముల బంగారం , 1406 గ్రాముల వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ ఎమ్.శ్రావణి తెలిపారు.



## హరికృష్ణకు ఘననివాళి అర్పించిన మాజీ ప్రభుత్వ విప్ కరణం ధర్మ శ్రీ





**మాడుగుల ఫిబ్రవరి 8 నవభూమి :** మండలం లోని వీజే పురమ గ్రామం లో వైసిపి సీనియర్ నాయకుడు , మండలం లోని క్రమశిక్షణ గల నాయకుని గా గుర్తింపు పొందిన గూడెపు హరి కృష్ణ ఈ నెల 7 వ తేది శుక్రవారం రాత్రి గుండె పోటుతో మరణించారు. ఈ సందర్భంగా మాజీ డిప్యూటీ సిఎం బూడి ముత్యాల నాయుడు ఆయన భౌతిక కాయానికి నివాళులు అర్పించి , ఆవేదన వ్యక్తం చేశారు. వైసిపి పార్టీ ఒక మంచి నాయకుడి నీ కోల్పోయిందని అన్నారు. హరి కృష్ణ మరణానికి సంతాపం తెలుపుతూ , వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఒక క్రమశిక్షణ కలిగిన నాయకుడు నీ కోల్పోయిందని మాజీ ప్రభుత్వ విప్ కరణం ధర్మ శ్రీ అన్నారు. కాంగ్రెస్ పార్టీ నుంచి పార్టీ కోసం అంకితభావం తో పని చేసిన ఒక మంచి నాయకుడు అని తెలిపారు. ఈయన భార్య సర్పంచ్‌గా పనిచేసి ,ప్రస్తుతం ఎంపీటీసీ గా పని చేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమం లో ఎంపీపీ వెంకట రాజారాం , వైసిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పోతునూరులోని విఘ్నేశ్వరుడు స్వామి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు

**దెందులూరు ఫిబ్రవరి 8 నవభూమి** మండలంలోని పోతునూరు గ్రామంలో శ్రీ విఘ్నేశ్వర స్వామి ఆలయ మూడవ వార్షికోత్సవ సందర్భంగా గ్రామస్తులు విఘ్నేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ముడు సంవత్సరాల పూర్తి అయిన సందర్భంగా 3 వార్షికోత్సవ వేడుకలు సందర్భంగా ఆలయ నిర్వహకులు చవల శివ . శ్రీమతి భవాని దంపతులు. నున్న లక్ష్మణ్ శ్రీమతి పద్మావతి. దంపతులు నాగనబోయిన సాంబశివరావు. బేబి సరోజినీ దంపతులు. బేజవాడ వెంకటేశ్. శ్యామల దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున వినాయకుడిని దర్శించుకున్నారు గ్రామం చల్లగా ఉండాలని రైతులు ప్రజలందరూ పాడిపంటలతో సుఖసంతోషాలతో ఆరోగ్యంగా ఉండాలని పూజలు నిర్వహించారు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



## సన్ రైస్ అగ్రో సీడ్స్ నూతన
# ఉత్పత్తుల ఆవిష్కరణ

**ఒంగోలు, ఫిబ్రవరి 8 (నవభూమి)** సన్ రైజ్ ఆగ్రో సీడ్స్ ప్రైవేటు లిమిటెడ్ నూతన వ్యవసాయ ప్రోడక్ట్ల ఆవిష్కరణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాములో సన్ రైస్ అగ్రో సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవసాయ ఉత్పత్తులను శనివారం జిల్లా కేంద్రంలో ఒంగోలులో ఆవిష్కరించారు. సుమారు తొమ్మిది రకాల ఆగ్రో ప్రోడక్ట్స్ ను రైతులకు అందుబాటులోకి తీసుకువస్తున్నారు. ఈ సందర్భంగా కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ ఏ శివ నాగిరెడ్డి మాట్లాడుతూ ఈ నూతన వ్యవసాయ ఉత్పత్తుల ద్వారా ఆంధ్రప్రదేశ్లోని రైతులకు అధిక దిగుబడులు మరియు అననుకుల పరిస్థితులు కూడా ఎదుర్కొని రైతులకు పూర్తిస్థాయి పంటలు చేతికి వచ్చేలా ఈ వ్యవసాయ ఉత్పత్తులను రూపొందించినట్లు క్లినికల్ ట్రైల్స్ లో 100% ఫలితాలు వచ్చిన తర్వాతే మార్కెట్లకు తీసుకొస్తున్నట్లు తెలిపారు సన్ రైజ్ అగ్రో సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఫౌండర్ మరియు చైర్మన్ డాక్టర్ ఎన్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రస్తుతం మేము తీసుకొస్తున్న ఈ తొమ్మిది రకాల ప్రొడక్ట్స్ రైతులకు ప్రస్తుతం అడ్వాన్స్ టెక్నాలజీ తో పాటు భూమి యొక్క సారంతో ముడిపడి వారి పంట పొలాలలో సాగు చేసే పంటలను అధిక దిగుబడిలో వచ్చేలా తయారు చేశామని తెలిపారు




చైర్మన్ డాక్టర్ ఎన్ వెంకటేశ్వరరావు

కంపెనీ డైరెక్టర్ డాక్టర్ ఎన్ పురుషోత్తం మాట్లాడుతూ ప్రస్తుతం విదేశాల్లో ఇప్పటికే నూతన వంగడాలు ఈ ప్రొడక్ట్స్ ద్వారా అక్కడ పంటల అభివృద్ధి చెందాయని మార్కెట్లోకి తీసుకు వస్తున్న ఈ ప్రొడక్ట్స్ నుండి ఆంధ్రప్రదేశ్ రైతులకు వారి పండించే పంటలన్నీ మంచి ఉత్పాదనలతో అధిక దిగుబడి వచ్చేలా ఉపయోగపడతాయని తెలిపారు ప్రధానంగా సన్రైజ్ ఆగ్రో సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ నుండి రాయల్ సాప్రూట్, సూపర్ స్మార్ట్ 1.-2.-3 త్రిశూలం. గ్రోమిన్ స్పెషల్ సన్ రైస్ బూస్టర్ గ్రో ఫ్లవర్ రాయల్ స్వర్ణ గోల్డ్ లాంటి ప్రొడక్ట్స్ ను నేడు మార్కెట్లో లాంచ్ చేసినట్లు తెలిపారు. ఇందులో రాయల్ స్వర్ణ గోల్డ్ ఈ ప్రొడక్ట్ ద్వారా బెంగాలీ గ్రామ్. పొగాకు కూరగాయల పంటలకు వాటిల్లే అన్ని రకాల పురుగులును అరికట్టటానికి మరియు పైరు ఎదుగుదలకు బాగా ఉపయోగపడుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో డైరెక్టర్ రామకృష్ణ కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు

## కేశవరం ప్రభుత్వ
# భూములపై రుడా ఆరా!

**మండపేట, నవభూమి :** రాజ మహేంద్రవరం రుడా పరిధిలోని మండపేట మండలం కేశవరం పంచాయతీలో ఉన్న ప్రభు త్వ భూములు 33 ఎకరాలపై రుడా అధికారులు ఆరా తీస్తున్నారు. రాజమహేంద్రవరం నగరానికి సమీపంలోనే కేశవరంలో సర్వే నెంబరు 81, 82, 85లలో 36 ఎకరాల వరకు ఈ ప్రభుత్వ భూ ములు ఉన్నాయి. ప్రస్తుతం రెవెన్యూశాఖ ఆ?ధీ నంలో ఉన్న ఈ భూములను సద్వినియోగం చేసేలా కూటమి ప్రభుత్వం యోచిస్తోంది. ఇం దులో భాగంగా ఇక్కడ చిన్నతరహా పరిశ్రమ లను ఏర్పాటుచేసి నిరుద్యోగ యువతను పారి శ్రామికవేత్తలుగా తయారుచేసేలా చర్యలు చేప ట్టింది. గతంలో ద్వారపూడి పంచాయతీ పరిధి లోని వేములపల్లిలో ఏపీఐఐసీ ద్వారా ప్రభు త్వానికి చెందిన 33 ఎకరాలను సేకరించి రూ.6 కోట్ల వ్యయంతో రోడ్లు, వంతెనలు, ఇతర వస తులు కల్పించారు. పారిశ్రామికంగా ఇక్కడ అభి వృద్ధికి పునాదులు పడుతున్న సమయంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రావడం, ఆ భూములను జగనన్న లేఅవుట్‌గా మార్చేసి ఇళ్ల స్థలాలుగా ఇచ్చేశారు. దాంతో ద్వారపూడిలో చిన్నతరహా పరిశ్రమల ఏర్పాటు నిలిచిపోయిం ది. ఇప్పుడు మళ్లీ మండపేట మండలం కేశవ రంలో ఉన్న ప్రభుత్వ భూముల్లో పారిశ్రామిక వాడ ఏర్పాటుకు ఎలా ఉంటుందనే ఆలోచనతో రుడా అధికారులు పరిశీలిస్తున్నారు. ఈమేరకు గ్రామ పంచాయతీ కార్యదర్శి నుంచి సమాచా రం సేకరించడంతోపాటు సంబంధిత రెవెన్యూ అధికారుల నుంచి కూడా వివరాలు సేకరిస్తున్నా రు. కేశవరంలో ఇప్పటికే పలు పరిశ్రమలు, శీత లపానీయాల పరిశ్రమ ఉంది. ఇక్కడ పరిశ్రమ లు ఏర్పాటుచేస్తే స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు లభించడంతోపాటు యువ పారిశ్రా మికవేత్తలు తయారయ్యే అవకాశం ఉంది. అయితే ఇప్పటికే కేశవరంలో ఉన్న ప్రభుత్వ భూముల్లో అక్రమార్కులు భారీ గోతులు చేసి మరీ గ్రావెల్‌ను తరలించుకుపోవడంతో గోతుల మయంగా ఆయా భూములు మారిపోయాయి. ఇదే సమయంలో ప్రభుత్వానికి చెందిన భూ ముల్లో గ్రామ పంచాయతీ కంపోస్టు యార్డుకు సంబంధించి ఐదెకరాలను కేటాయించారని సమాచారం. ఇక్కడ పారిశ్రామికవాడ ఏర్పాటు చేస్తే కంపోస్టు యార్డుకు కేటాయించిన స్థలం రద్దు చేసే అవకాశాలు లేకపోలేదు. కేశవరంలో ప్రభుత్వ భూములు ఎంతమేరకు ఉన్నాయన్న దానిపై మండపేట మండల తహశీల్దార్ తేజేశ్వ రరావును వివరణ కోరగా 33 ఎకరాల ప్రభుత్వ భూములను తమ ఆ?ధీనంలో ఉంచుకున్నామ న్నారు. ప్రభుత్వ అవసరాల మేరకు భూమిని దేనికైనా వాడుకునే వీలుందన్నారు. ఇప్పటికే తమ నుంచి ఖాళీ భూములపై ప్రభుత్వం సమాచారం తీసుకుందని చెప్పారు. ఇదిలా ఉండగా కేశవరం గ్రామ పంచాయతీ కార్యదర్శి సుబ్బారావు ‘ఆంధ్రజ్యోతి’తో మాట్లాడుతూ తమ పంచాయతీ నుంచి భూములకు సంబంధించిన సమాచారం, రికార్డులను సేకరించారని.. త్వర లోనే రుడా అధికారులు భూముల పరిశీలన చేసి ఇవి దేనికి అనుకూలమనే అంశం పరిశీ లిస్తామని చెప్పినట్టు తెలిపారు.

